# పోతబొమ్మ



స్వాతీ శ్రీపాద

కవిత్వం

**POTHABOMMA**
**Swatee Sripada Kavithalu**

*First Edition:* August, 2020

© Author

*Address :*
**Swatee Sripada**
16/2/701/D/2, Lakshmi Nilayam,
Anandnagar Colony,
Malakpet, Hyderabad - 500 036.
Mob: 82972 48988
swatee53@gmail.com

*Copies:* 500

*Book Price :* Rs. 100/-

*Book Designing & Production:*
**JV Publishers: Jyothi Valaboju**
jyothivalaboju@gmail.com

*Cover Design:*
**Bangaru Brahmam,** Mob: 98482 54745

*DTP & Type Setting:*
**K. Ravi Prabha**, Mob: 93999 32729

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.-44. Phone: 040-2761 8261

*for Copies:*
**Jyothivalaboju**, Mob: 80963 10140

**Navodaya Book House**,
Kachiguda, Hyderabad. Phone: 040-2465 2387

**Navachethana Book House All Branches**

**Visalandhra Book House All Branches**

# ఇందులో...


| | | |
|---|---|---|
| 1. | ఇదేమీ పెద్ద సంక్షోభం కాదు కదా! | 11 |
| 2. | ఎప్పుడు మరచిపోవాలి? | 13 |
| 3. | ఎప్పటిలానే... | 15 |
| 4. | నేనే - అందరూ | 17 |
| 5. | ఒక పయనం | 19 |
| 6. | ఒక సమయం | 21 |
| 7. | నా చిన్ని ప్రపంచం | 23 |
| 8. | చెట్టూ చెదపురుగూ | 25 |
| 9. | ఒక ఊహ | 27 |
| 10. | అక్కడ మొదలు... | 29 |
| 11. | నువ్వూ-నేనూ | 31 |
| 12. | హరివిల్లు వంతెన | 33 |
| 13. | పచ్చని చెట్టు | 34 |
| 14. | పరిమళభరితం | 35 |
| 15. | దిగులుగానే వుంది... | 36 |
| 16. | నవతరం | 38 |
| 17. | నిత్యనూతనం | 39 |
| 18. | ఏమీ తెలియని మోహాలు | 41 |
| 19. | ఎటు వెళ్తున్నాము? | 42 |
| 20. | చెప్పలేనితనం | 44 |
| 21. | ఎంత కాలం? | 46 |

| | | |
|---|---|---|
| 22. | అవును కదా! | 48 |
| 23. | ప్రియనేస్తం | 50 |
| 24. | ఈతరాని చేపనై | 52 |
| 25. | మనిద్దరం | 54 |
| 26. | వికృతి | 55 |
| 27. | వర్తమానం | 57 |
| 28. | ఆమె | 59 |
| 29. | అమ్మా ఆశ | 60 |
| 30. | లోలోనే నవ్వుల నావ | 62 |
| 31. | పోతబొమ్మ | 64 |
| 32. | నవ్వడం అంటే... | 66 |
| 33. | నీకూ నాకూ మధ్య... | 68 |
| 34. | కనిపిస్తూనే ఉంది | 70 |
| 35. | ఏం చెప్పను? | 72 |
| 36. | ఇక్కడే కదా స్వప్నాల స్వారీ మొదలైనది | 74 |
| 37. | వెచ్చని క్షణాలు | 76 |
| 38. | కన్నీళ్ళు ఉబికిరాడం ఇంత సులువా? | 77 |
| 39. | ప్రతి క్షణమూ | 78 |
| 40. | అయినా | 80 |
| 41. | శీతాకాలం నడిసముద్రాన... | 82 |
| 42. | కాస్సేపు ఆగరాదూ! | 84 |
| 43. | ఇక్కడ అంతే! | 86 |
| 44. | గది మాట్లాడుతుంది | 88 |

| | | |
|---|---|---|
| 45. | ఎవరికి తెలుసు? | 90 |
| 46. | గుప్పెడు చీకటి కావాలి | 92 |
| 47. | అకాలం | 94 |
| 48. | ప్రవహిస్తే గదా... | 96 |
| 49. | నేను | 98 |
| 50. | ఈ రాత్రి | 100 |
| 51. | అక్షరం | 102 |
| 52. | అతను–ఆమె | 103 |
| 53. | అవును | 105 |
| 54. | ఎదురుచూపుల మధ్య... | 107 |
| 55. | అంతే! | 109 |
| 56. | శిల్పి | 111 |
| 57. | నీ చుట్టూ... | 113 |
| 58. | అనంతం... | 115 |
| 59. | మనిషిననే అంటావు గాని... | 117 |
| 60. | ఆమె మనసు | 118 |
| 61. | భాష | 120 |
| 62. | ఓటేస్తే మాత్రం | 122 |

# ఇదేమీ పెద్ద సంక్షోభం కాదు కదా!

**ఖా**ళీ మనసులూ ఖాళీ మాటలూ
మనిషి ఉనికిగా మిగిలినా
అదో పాడుబడిన ఆవాసమే కదా
బిక్కుబిక్కుమంటూ చీకటి గబ్బిలాల్లా
ఇటూ అటూ దూసుకుపోయే అసూయ రెక్కలూ
అహం గుర్రాలనెక్కి ఊరేగుతున్న ఆత్మలూ
ఇవే కదా పాడుబడిన జీవితాల్లో సజీవాలు.

మర్రిచెట్టెక్కి ఊరేగుతున్న ఆశలు చావని విగతజీవులూ
నడి వేసవి నిగనిగలాడే ఎండమావులూ
ఉన్నట్టుండి కంటిని కప్పేసిన పొరలా
అలుముకున్న అంధకారం
రాత్రికి రాత్రి ఇంకిపోయిన సముద్రాలూ
ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా ఇవేగా

ఎవరి వెనకాలో గోతులు తవ్వుతూ
నీడల ఊడలై చీకటిని అదుముకున్న ఆరాటాలు
పుచ్చిన విత్తనాల్లా నేలా నీరూ గాలీ వెలుగూ ఎన్నుంటేనేం
కుళ్ళిపోవడమే తెలిశాక
ఏడుపు కేకలకే మాలిమి అయిపోయాక
మొలకెత్తడం హరితమవడం
అంత సులువేమీ కాదు

# నా చిన్ని ప్రపంచం

వద్దన్నానుగా
పలకరించడం ఆపేశానుగా
మెలకువలోనూ సుషుప్తిలోనూ
ఎందుకిలా వెనకెనకే వస్తావు?
తీగలు తీగలుగా సాగి
మనసుకు చుట్టుకుపోతూ గారాలు పోతావు?

నడినెత్తిన ఒలికిన సౌరభమై
అక్షరాల పరిమళాలు వర్షిస్తావు
తీగలుగా తెగినా రాగాలను పలికిస్తావు

నిశ్శబ్దం ముక్కలు ముక్కలుగా చేసి
విన్నపాలు పదిమార్లు పంపిస్తావు

దిగాలుపడి ముడుచుకు ఆ మూలన ఒదిగిన
నీ మొహం చూస్తే
ఎలా ఆగిపోతాను?
బుంగమూతి పెదవుల వెనక ఒదిగిన
పారిజాతాలను ఎలా కాదనను?
ఏదో చిరాకుపడి ఎవరినో నొప్పించలేక
నిన్నూ నన్నే కదా గాయపరచుకున్నది
నయాగారా తుంపర్లలోనూ

# అక్కడ మొదలు...

ఇటునుంచటు చూస్తానో లేదో
తిరగనట్టుగానే ఉంటుంది
కనురెప్ప వాల్చనట్టుగానే ఉంటుంది
ఎప్పుడు ఉల్కలా రాలి
నేలపొరల్లో ఇంకిపోతుందో గాని
శిశిరం చటుక్కున మాయమై
లోలోని లోయల్లోకి దూరి మొహం దాచుకుంటుంది.

చూపు వాల్చని క్షణంలోనో
ఆకాశం నడివీధిలో నిప్పులు ఆరబోసినట్టు
చెలరేగిపోతున్న మండే ఎండలు
శిశిర వేసవుల మధ్య ఖాళీ దొరకని
హేమంత వసంతాలు
దిగులు దిగులుగా బెంగ బెంగగా
కాలం కాళ్ళా వేళ్ళా పడి
అపుడో ఇపుడో తొంగిచూడటాలు

నిన్నటిదాకా మంచుపొత్తిళ్ళలో
ఒదిగిపోయిన రాత్రులు
వెన్నెల విహారాలకు ఉవ్విళ్ళూరుతూ
నిన్నటిదాకా ఇష్టంగా హత్తుకున్న ఉన్ని రజాయిలు
మూలమూలల్లో క్షోభపడుతూ

# నవతరం

**ఒ**క్కొక్కటే
సమకూర్చుకున్నంత సమయం పట్టదు
ఉన్నట్టుండి కుప్పకూలిపోడానికి
అంతస్తులు అంతస్తులుగా కట్టుకున్న
గాజుస్వప్నాలకూ అరనిమిషం చాలు
అయిపు లేకుండా కనుమరుగైపోయేందుకు

కాళ్ళకింద ఎన్ని మహానగరాలు
తలవంచుకు నిక్షిప్తమయాయో
సావధానంగా తలకింద దాచుకున్న
అవశేషాలూ, అనుభవాలూ
సముద్రం అట్టడుగున నీడల్లా తేలతాయి

అక్కడా ఇక్కడా ఆగిపోయి
పలకరింపు పరామర్శల మధ్య
మిణుగురుపురుగుల్లా తిరుగుతున్న
రంగు వెలసిన నక్షత్రాలు
ఎన్ని భవిష్యత్తులు
పండించుకోవాలని చూసినా
గతం కింద భూస్థాపితమైన
తరం ఎప్పటికి పెగుల్చుకు రావాలి.

# ఈతరాని చేపనై...

వినబడుతూనే ఉంటాయి
స్వప్నాలు ఆవిష్కరించుకుంటున్న
నిశ్శబ్దం గులకరాళ్ళ మీద
వెయ్యి సముద్రాల సంభాషణ గలగల
కలలను తుంచి వాస్తవంలో కరిగించుకుంటూ
పెదవులు కదిపినది స్వప్నాలా?
సముద్రమా? గులకరాళ్ళా?

ఆకుపచ్చ ఆలోచనలు
పందిరి వేసిన నీడలకింద
వంపులు తిరుగుతూ
సుతిమెత్తని ప్రవాహమై
లోలోనికి చల్లగా పాకి వచ్చినప్పుడు
హద్దులు లేని ఆకాశాన్ని కానుకగా ఇచ్చినపుడు
ఉనికే ఊపిరిగా
మౌనమై మల్లెతీగనై
అల్లుకుపోయిన క్షణాలు
ఇంకా తడి తడిగా చెమ్మగిలే కళ్ళలో మసకబారి...

సారవంతమైన జీవనాన ఎన్ని కలుపు మొక్కలు
మాటలకూ చూపులకూ మొలిచిన ముళ్ళు
ఏటి తరగలై వెన్నెల మేలిముసుగులో

# లోలోనే నవ్వుల నావ

నిశ్శబ్దాన్ని చిరు అలల గలగలలతో
అలంకరించాలి కదా
చలి గుప్పిట్లో ముడుచుకు పడుకున్న
ఏకాంతాన్ని సుతారంగా తట్టి లేపి
ఊపిరి వెచ్చదనానికే మోగే
గాలిమువ్వలను వినిపించే తపన
అలవోక కదలికై సన్నని ధ్వని
ఎక్కడో తాపీగా సాగినట్టూ
కదలిక లేని పెదవులపై
లోలోని నవ్వుల నావ

వినిపించని గీతం ఒకటి
మృదుమధురమై
నింగినెక్కిన
రంగుల గాలిపటం

ఏకధారగా వర్షిస్తున్న చీకటి
పెదవులపై వేలసుకున్న పసిపాపై
అస్తిత్వం
ఓరవాకిలిగా తెరచిన మనసు
ఉండి ఉండీ
చూపులు విసురుతూ నీడలూ నిజాలూ

# పోతబొమ్మ

అక్షరాలను అందంగా
ఎంత హరివిల్లు ఊలుదారాలతో అల్లితే మాత్రం
ఎంత మధువులూరే మకరందంలో
ముంచి పంచితే మాత్రం
పురాతత్వపు వాసన
మోసుకువస్తున్న ఉనికి
చెదలు పట్టిన కాగితాల మధ్య
అత్తరు చల్లుకున్న స్వభావం
చెప్పకనే చెప్తాయి కదా
రేపటిని స్వప్నించే వర్తమానానికి
నువ్వు ఏ తరం బాపతో...

నీరుకావి రంగుకు మారిన నవలల మధ్య
పాతుకుపోయిన హీరోలను ఆరాధించే
వెన్నెల్లో ఆడుకునే అమ్మాయిలు కాదు కదా
దారి పక్కన పాతేసిన మైలురాళ్ళు కూడా కాదు
గుడ్లప్పగించి వచ్చేపోయే తీరలా బేరీజు వేసేందుకు
సాలోచన నరనరాన పాకి పాకి పరిమళించిన తరం

విరిగిపోయిన కళ్ళద్దాల చూపు వీధిలోకి విసిరేసి
కొత్త కళ్ళు అతికించుకునే సమయం

# కనిపిస్తూనే ఉంది

మనిషికీ మనిషికీ మధ్య
ఈ తీరం నుండి ఆ తీరం వరకూ
విస్తరించుకున్న ఒక మహాసముద్రం
కనిపిస్తూనే ఉన్నాయి
ఎవరి చుట్టూ వారు కట్టుకున్న అహం గోడలు

దూర దూరంగా ఉన్నా నక్షత్రాలు
గుంపులు గుంపులుగా ముచ్చటిస్తాయి
చీకటి వెలుగుల్లో కబుర్లాడుకుంటూ
కాలానికి పరిమళం మొగ్గలు తొడుగుతాయి
కొలతలకందని దూరాల మధ్య
చందన వనాలు సాగుచేస్తాయి

పిడికిళ్ళు విప్పుకుంటూ తెరుచుకున్న
సజల హృదయం
అశ్రుధారలతో అభిషిక్తమయే అమాయకత్వం
రోజు రోజుకూ మసకబారి
ఇక్కడ మనసుకూ మనసుకూ మధ్య
ఒకరినొకరు చూసుకోలేని ఘడియలు
కనిపిస్తూనే ఉన్నాయి

# ఇక్కడ అంతే!

ఇక్కడ అంతే
పరిసరాలు కూడా
అణువణువునా పేరుకుపోయిన గరళం
గుప్పిళ్ళతో వెదజల్లుతూనే ఉంటాయి

ఏ కంట నలకపడ్డా
వెనక వెయ్యి కళ్ళల్లో నీళ్ళు ఊరేవి
ఏ మనసు నొచ్చుకున్నా
ఊరు ఊరంతా తల్లి నాలుకలై
సేదదీర్చేవి

ఎప్పుడూ ఎవరూ
విసిరేసిన ఒంటరి గుడిసెలో
మశూచి బహిష్కరణ
జీవితాలు గడపలేదు.

ఎందుకో గాని ఉదయం
ఎండపొడ తొలికెరటం
వీధి వాకిట్లో వాలకముందే
అవాకులూ చవాకులూ
అక్కుపక్షులై తీగల్లేని
ప్రవాహాలుగా వరదలవుతున్నాయి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pota+Bomma**

* * *